జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం 10-5-2025 పేజీలు : 6

సిరిసిల్ల : యాసంగి ధాన్యం విక్రయించడం.. వరి కోతలపై దృష్టి సారిస్తూనే వానాకాలం సీజన్ పంటల సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. కోతలు పూర్తయిన భూముల్లో దుక్కులు దున్నుకుంటున్నారు. సమృద్ధిగా ఈసారి వర్షాలు కురుస్తాయని ఖరీఫ్ సాగుపై ఆశలు పెంచుకున్నారు. దీనికి అనుగుణంగానే ఖరీఫ్‌కు సంబంధించి రాజన్న సిరిసిల్ల జిల్లాలో వ్యవసాయ శాఖ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. రైతులకు అవసరమయ్యే విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచే విధంగా చర్యలు చేపట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వానాకాలంలో 2 లక్షల 43 వేల 783 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అంచనాలు వేసింది. ఇందులో వరి లక్షా 84వేల 860 ఎకరాలు, పత్తి 49,760 ఎకరాలు, పెసర 79 ఎకరాలు, కందులు 1,155 ఎకరాలు, జొన్నలు 14, మొక్కజొన్న 1,600 ఎకరాలు, ఇతర పంటలు 6,304 ఎకరాల్లో సాగు చేస్తారని అంచనాలు వేశారు. ఇందుకోసం వరి 56,568 క్వింటాళ్ల విత్తనాలు, అవసరం అవుతాయని అంచనాలు వేయగా కందులు 122.5 క్వింటాళ్లు, మొక్కజొన్న 27.04 క్వింటాళ్లు, పత్తి 1,28,650 ప్యాకెట్లు, పెసర్లు 4.08 క్వింటాళ్లు అవసరం అవుతాయని అంచనాలు వేశారు. వానాకాలం 2.43 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు కానుండగా, ఎరువులు 56,060 మెట్రిక్ టన్నులు అవసరం అవుతాయని అంచనాలు వేశారు. యూరియా 25,370 మెట్రిక్ టన్నులు, డీఏపీ 3,460 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 22,390 మెట్రిక్ టన్నులు, ఎంవోపీ 4,115 మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్‌పీ 725 మెట్రిక్ టన్నులు అవసరం అవుతాయని అంచనాలు వేశారు.

మిగతా 2లో...



# వానాకాలం 'సాగు' ఖరారు..

## భూ భారతి రెవెన్యూ సదస్సులను
# సద్వినియోగం చేసుకోవాలి



4 లో..

ధర్మపురి, మే09, ప్రజాజ్యోతి: జగిత్యాల జిల్లా లోని బుగ్గారం మండలం గంగాపూర్-వెల్గొండ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ సందర్శించారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ,గంగాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు లో పాల్గొని రైతులతోమాట్లాడారు. వారిసమస్యలను అడిగితెలుసుకున్నారు.

## నిర్దిష్ట అభివృద్ధి పనులు
# త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో పర్యటించిన జిల్లా కలెక్టర్



6 లో..

## తెలంగాణ ఉద్యమ కళాకారుల జాయింట్ యాక్షన్ కమిటీ మండల అధ్యక్షుడిగా బందెల సంపత్



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే తొమ్మిది:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం గ్రామానికి చెందిన కళాకారుడు బందెల సంపత్ ను తెలంగాణ ఉద్యమకారుల జైంట్ యాక్షన్ కమిటీ కళాకారుల సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు ఈయన ఎన్నిక పట్ల జిల్లా ఉపాధ్యక్షులు ఎండి రజాక్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బందెల సంపత్ మాట్లాడుతూ నా ఎన్నికకు కృషిచేసిన జిల్లా కమిటీకి సహకరించిన మండల కళాకారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు కళాకారుల కొరకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తా అన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

### ఈ నెల చివరిలోగా ప్రెస్ అకాడెమీ భవనం ప్రారంభిస్తాం


### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**జమ్మికుంట, మే09( ప్రజాజ్యోతి):** అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలైన జర్నలిస్టులకు అలాగే వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తామని తెలిపారు. వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలసరి పెన్షన్, తీవ్ర అనారోగ్యం, ప్రమాదాలకు గురై వృత్తి నిర్వహించలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులకు శుక్రవారం నాడు నాంపల్లి లోని ప్రెస్ అకాడమీ కార్యాలయంలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ మండల, నియోజకవర్గ స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. మంచిని మంచిగా,నిజాన్ని నిర్భయంగా సమాజానికి తెలియజేసే దాంట్లో ఎంతో మంది జర్నలిస్టులు ఆణిముత్యాలుగా పనిచేస్తున్నారని ప్రశంసించారు.



## నల్ల బ్యాడ్జీలతో తహశీల్దార్ కార్యాలయం ఎదుట జర్నలిస్టుల నిరసన

### తహశీల్దార్ కి వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు




**జమ్మికుంట, మే09( ప్రజా జ్యోతి):** జమ్మికుంట మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంటిపై పోలీసులు సోదాలు నిర్వహించి అక్రమ కేసులు పెట్టడం హేయనీయమైన చర్య అని నిరసిస్తూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నర్సిని శ్రీనివాస్ మాట్లాడుతూ.. పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాక్షి దినపత్రిక ఎడిటర్ పై అక్రమ కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదని, సమాజంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని స్వేచ్ఛగా రాసే హక్కు పత్రికలకు ఉందని, అలాంటి పత్రిక ఎడిటర్లపై చర్యలు చేపట్టే విధంగా ప్రభుత్వం ప్రవర్తించడం సరైన పద్ధతి కాదన్నారు.ఈ కార్యక్రమంలో ఆకినపల్లి సంపత్, రఘుపతి, నసీరుద్దీన్, ఏ బూసి శ్రీనివాస్, రఘుబాబు, కొండల్ రెడ్డి, రవి, యూసుఫ్, అశోక్, రషీద్, అంకుస్, అన్వర్, సదానందం, రాజేందర్ ,రంజిత్, విజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ యోగ,ఉగ్ర నరసింహ స్వాములకి వైభవం గా చందనోత్సవం

### -అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు





**ధర్మపురి, మే09, ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా లోని ధర్మపురి పుణ్యక్షేత్రం నందు జరుగుచున్న శ్రీ నరసింహ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 6వ రోజు గురువారం రోజు న ఉదయం 5 గంటల నుండి వేద పండితులు, పురోహితులు,ఆలయ అర్చకులచే శ్రీ స్వామివారికి పురుష సూక్త, శ్రీ సూక్త ,కల్పోక్త న్యాసకపూర్వక షోడశ ఉపచార పూజ, సహస్రనామార్చన, పంచోపనిషత్తులతో,మాన్యసూక్తంతో, రుద్రాభిషేకం పూజలు పంచోపనిషత్తులతో శ్రీ స్వామివారికి విశేష పూజలు, చందనోత్సవం వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా శ్రీ యోగ,ఉగ్ర నరసింహ స్వాముల వారికి చందనంతో అలంకరించారు.అనంతరం భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్,ధర్మకర్తలు ధర్మపురి బ్రాహ్మణోత్తములు,వేద పండితులు,ధర్మపురి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

### -కామ్రేడ్ చిలుక శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు ఐ ఎఫ్ టి యు

**ఎన్ టి పి సి ,(ప్రజాజ్యోతి, మే 9 :** ఎన్టిపిసి టౌన్షిప్ కంజరవేన్సీ విభాగాలలోని నాలుగు జోన్స్ లలో పనిచేస్తున్న దాదాపు 100 మంది మహిళలు మరియు పురుష కార్మికులు గత 35 సంవత్సరాల నుండి పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కానీ ఈ యొక్క జోన్లలో కొత్త టెండర్ లలో మందిని తగ్గింపు చేసి చూపిస్తున్నారు దీని వలన మిగతా కార్మికుల పరిస్థితి అయోమయ పరిస్థితిలో ఉన్నారు. కొత్త టెండర్లు ఇవ్వడంఇట్లా ప్రతి జోన్లలో చాలామంది కార్మికులను తగ్గించి టెండర్లు పిలవడం జరిగినది దీనివలన గత 35 సంవత్సరాల నుండి పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నటువంటి కార్మికులనుండి కొంతమంది కార్మికులు ఎన్టిపిసి యాజమాన్యం ఆదేశాల మేరకు 60 సంవత్సరాలు పైబడినటువంటి వాళ్ళను డిపెండెంట్ ఉద్యోగం పెట్టుకోమని ఆదేశించడంతో చాలామంది సీనియర్ కార్మికులు డిపెండెంట్ లు పెట్టుకొని వారు పని మానేసినారు ఇలాంటి కార్మికుల కొందరిని ఈ యొక్క కొత్త టెండర్లలో పొందపరచలేదు దీనివలన చాలామంది కార్మికులకు అన్యాయం జరిగే ప్రమాదం ఉంది కావున ఈ యొక్క టెండర్ల లో పాత టెండర్లలో ఉన్నటువంటి కార్మికుల అందరిని యధావిధిగా పనిలో కొనసాగించాలని లేని యెడల ముందు జరుగబోయే పరిణామాలకు ఎన్టీపీసీ యాజమాన్యం బాధ్యత వహించాలని తెలియజేస్తున్నాము. అలాగే 2022లో ఎన్టీపీసీ యాజమాన్యం తో జరిగినటువంటి అగ్రిమెంట్ ప్రకారం 1020 రూపాయలు గత 16 నెలల నుండి ఈ యొక్క కార్మికులకు ఇవ్వడం లేదు యొక్క కార్మికులకు 16, నెలల ఏరియర్స్ వెంటనే చెల్లించాలని కోరుచున్నాము. అలాగే ఈ యొక్క నాలుగు జోన్స్ ఒకటిగానే క్లబ్ చేసి టెండర్ పిలవడం



జరిగినది ఈ ఒక్క టెండరు ఏ రాజేశం అండ్ కంపెనీ కి టెండర్ రావడం జరిగినది. కావున వెంటనే పై సమస్యలను పురస్కరించుకుని ఎన్టీపీసీ టౌన్ షిప్ టి ఏ డి అధికారులను కలిసి పై విషయాలు చర్చించడం జరుగింది పలుమార్లు ఎన్టీపీసీ యాజమాన్యం తో పాటు సంబంధిత కాంట్రాక్టర్ కూడా మాకు సంబంధం లేదు మీరు ఏమైనా చేసుకోండి అని దాటవేశారు ఈ కార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి బి బుచ్చన్న, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు పుట్టపాక స్వామి, డి రవి, ఆర్ క్రిష్ణ, మొండయ్య, ఓదెలు, డి నర్సయ్య, డి రమేష్, పి శంకర్, చిరంజీవి, రాయమల్లమ్మ,సూరమ్మ, ఓదమ్మ, హైమావతి, పద్మ, స్వరూప, సంధ్య, కన్నమ్మ, సరోజన, లక్ష్మి, లతో పాటు 70, మంది కార్మికులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి



**జమ్మికుంట, మే09( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం శాయంపేట గ్రామానికి చెందిన పుల్యాల ఓదెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మృతురాలి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి శుక్రవారం మృతురాలు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ పుల్యాల ఓదెమ్మ మృతి బాధాకరమని ఆ కుటుంబానికి తీరని లోటున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, పాతకాల అరుణ్ రాచపల్లి రవితేజ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వనికి రాజకీయాలకు అతీతంగా మేము అండగా ఉంటాం

## -ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**ధర్మపురి, మే 09, ప్రజాజ్యోతి:**
ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో భారత్ సైన్యానికి సంఘీభావం తెలిపే విధంగా పార్టీలకు అతీతంగా శుక్రవారం రోజన ప్రభుత్వ విప్ -ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని స్థానిక నంది చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా వరకు సంఘీభావ ర్యాలీనీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో విప్ లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు వివిధ పార్టీల నాయకులు,పట్టణ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంది చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా వరకు జాతీయ జెండాలను పట్టుకొని పాకిస్తాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీనీ నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పహల్గాంలో అమాయక భారతీయులను పాకిస్తాన్ తీవ్రవాదులు కాల్చి చంపిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తు భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో చేసిన సైనిక చర్యకు ఏఐసిసి అగ్రనాయకులు రాహుల్ గాంధీ , మల్లికార్జున ఖర్గే ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలియజేయడం జరుగుతుందని,కేంద్ర ప్రభుత్వనికి రాజకీయాలకు అతీతంగా మేము అండగా ఉంటామని,తీవ్రవాదులను పోషించుకుంటూ దాడులకు పాల్పడుతున్న పాకిస్తాన్ కి బుద్ధి చెప్పే విధానంగా సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో చేపట్టిన సైనిక చర్యను హర్షిస్తున్నామని,భారత దేశ రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వనికి మేము అండగా ఉంటామని,వారు ఎటువంటి చర్యలు తీసుకున్న దానికి మా మద్దతు ప్రకటిస్తామని,భారత దేశం వైపు కన్నెత్తి చూడటానికే పాకిస్థాన్ కి వెన్నులో వణుకు పుట్టే విధంగా కేంద్రం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారలకు వైభవంగా పలు రకముల పండ్ల రసములతో అభిషేకము వసంతోత్సవం



**ధర్మపురి, మే09,ప్రజాజ్యోతి:**
జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రం లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం ధర్మపురి నందు జరుగుచున్న శ్రీ నరసింహ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 7వ రోజు శుక్రవారం నాడు ఉదయం 5.30 గంటల నుండి వేద పండితులు, పురోహితులు, ఆలయ అర్చకులచే శ్రీ స్వామివారికి పురుష సూక్త, శ్రీ సూక్త ,కల్పోక్త న్యాసకపూర్వక షోడశ ఉపచార పూజ, సహస్రనామార్చన, పంచోపనిషత్తులతో, మాన్యసూక్తంతో,రుద్రాభిషేకం పూజలు పంచోపనిషత్తులతో శ్రీ స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం సప్త



హారతులు, భజన కార్యక్రమాలు అదేవిధంగా సాయంత్రం 5.30 గంటల నుండి పల్లవోత్సవం వసంతోత్సవంలో భాగంగా శ్రీ స్వామివార్లకు ,అమ్మవార్లకు పలు రకముల పండ్ల రసములతో అభిషేకము వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వాహణాధికారి సంకటా శ్రీనివాస్,దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్తలు,ధర్మపురి బ్రాహ్మణోత్తములు,వేద పండితులు,ధర్మపురి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రెస్టారెంట్, బేకరీలు, టిఫిన్ సెంటర్లలో తనిఖీలు జరిమానాలు



**కోరుట్ల మే 09 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎ.మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు పట్టణంలోని రెస్టారెంట్లు, బేకరీలు, టిఫిన్ సెంటర్లలో నిల్వ ఉంచిన పదార్థాలు, నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పురపాలక అధికారులు శుక్రవారం తనిఖీ చేపట్టారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్లు బేకరీలు, టిఫిన్ సెంటర్లలో అకస్మిక తనిఖీలు నిర్వహించి, వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్, నిలువ ఉంచిన పదార్థాలను స్వాధీన పరుచుకొని సుమారుగా 18,000/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తి స్థాయిలో నిషేదించాలని, లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలని తెలిపారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు.




లేనిచో చట్ట ప్రకారం జరిమానా విధించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్, బాలే అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది హేమంత్, రాజు, జవాన్ రమేష్ పాల్గొన్నారు.

# భారత సైన్యానికి మద్దతుగా ప్రత్యేక పూజలు

## వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

**కోరుట్లమే 9 ప్రజాజ్యోతి ప్రతినిధి:**కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన





శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయములో శుక్రవారం ఆపరేషన్ సింధూర్ లో ధైర్యముగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏతిరాజం నర్సయ్య, ఈఓ విక్రమ్, పూజారి బీర్నంది నరసింహా చారి, ధర్మకర్తలు కటుకం దివాకర్, చిలువేరి విజయ్ కుమార్, గోడికే రాములు, అమతి చిట్యాల రద్దు, నేతి శ్రీనివాస్, కోట గంగాధర్ ఆలయ పెడివెల్లి నర్సయ్య తడితరులు పాల్గొన్నారు.

# అత్యవసరంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న సబ్ ఇంజనీర్ హరిప్రసాద్

**కోరుట్ల మే 09 ప్రజాజ్యోతి ప్రతినిధి:**జగిత్యాల జిల్లా మన్నెగూడెం విద్యుత్




శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ ఓ అబలకు అత్యవసరంగా రక్తదానం చేసి, ప్రాణభిక్ష పెట్టి మానవత్వాన్ని చాటుకున్నారు. రక్తదాత సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ ను వైద్యులు, ఉద్యోగులు, రోగి బంధువులు, మిత్రులు అభినందించారు. వివరాల్లోకి వెళితే ..కోరుట్ల పట్టణంలోని 'రేని ఎమర్జెన్సీఅండ్ క్రిటికల్ హాస్పిటల్' లో చికిత్స పొందుతున్న మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన రాజుబాయి అనే మహిళకు అత్యవసరంగా ఓ నెగటివ్ రక్తం అవసరం అని వైద్యులు చెప్పడంతో అరుదుగా దొరికే ఓ నెగటివ్ రక్తాన్ని కుటుంబ సభ్యులు రక్తదాత కోసం వెతుకుతూ ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సుర్గి శ్రీనివాస్, రక్తదాత అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ను సంప్రదించగా వారు మన్నెగూడెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ కు సమాచారం అందించారు. తక్షణమే స్పందించిన సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ మెట్ పల్లిలోని బ్లడ్ బ్యాంక్ కు వెళ్లి రక్తదానం చేశారు. కుటుంబ సభ్యులతో ఫంక్షన్ కు వెళ్ళవలసి ఉండగా, రక్తం అవసరమని ఫోన్ చేయగానే వెంటనే బ్లడ్ బ్యాంక్ కు వెళ్లి మన్నెగూడెం సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ రక్తదానం చేశారు. సొంతింటి వాళ్ళకే ఆపదలో ఆదుకునేందుకు ఆలోచించే ఈ రోజుల్లో ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా అరుదుగా దొరికే 'ఓ' నెగటివ్ రక్తం అవసరమని చెప్పగానే వెంటనే స్పందించి కుటుంబ సభ్యులతో బ్లడ్ బ్యాంక్ కి వచ్చి రక్తదానం చేసిన మన్నెగూడెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ ను బ్లడ్ బ్యాంక్ డాక్టర్ రాజనీకర్ రెడ్డి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సుర్గి శ్రీనివాస్, రక్తదాత అనుసంధానకర్త ఉదయ్ కుమార్, విద్యుత్ ఉద్యోగులు, రోగి బంధువులు, స్నేహితులు అభినందించారు.

# కరీంనగర్ రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు

**కరీంనగర్ క్రైం,మే 09 ,ప్రజాజ్యోతి:**భారత్,పాకిస్తాన్ మధ్య యుద్ధ



పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో శుక్రవారం కరీంనగర్ రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ తో పాటు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ ఎ.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి అనుమానిత వ్యక్తులు,వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీస్ లకు సమాచారం అందించాలన్నారు. భారత్,పాకిస్తాన్ యుద్ధ వాతావరణం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు,ఈ తనిఖీల్లో యస్ఐ పి.లక్ష్మ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు,

## భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



**ధర్మపురి, మే09, ప్రజాజ్యోతిః**
జగిత్యాల జిల్లా లోని బుగ్గారం మండలం గంగాపూర్-వెల్గొండ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ సందర్శించారు.భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ,గంగాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు లో పాల్గొని రైతులతోమాట్లాడారు. వారిసమస్యలనుఅడిగితెలుసుకున్నారు.దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు.పైలెట్ ప్రాజెక్టు కింద నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను మండలం లోని రెండు టీములు ఏర్పాటు చేయడమైనది ఒకటి బుగ్గారం మండల తహసిల్దార్ గంగాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నారు.రెండు ధర్మపురి తహసిల్దార్ వెల్గొండ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నారు.రైతులకు పెండింగ్లో ఉన్న భూ సంబంధిత సమస్యలకు సంబంధించిన అర్జీలను శుక్రవారం రోజు కాకుండా మరుసటి రోజు కూడా అధికారులకు అందించవచ్చని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు ప్రజలు వినియోగించుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ సదస్సులో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, తహసిల్దార్ బుగ్గారం మజీద్,ధర్మపురి తహసిల్దార్ కృష్ణ చైతన్య, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాగమయ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, మే 09, ప్రజాజ్యోతిః**
జగిత్యాల జిల్లా ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్అనంతరం పట్టణం లో నాగమయ్య దేవాలయ పునఃప్రారంభోత్సవం,పూర్ణహుతి,విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.ఈసందర్భంగా ఆలయ నిర్వాహకులు కోరిడే చంద్రశేఖర్,కోరిడే శ్రీనివాస్,కోరిడే శ్రీధర్, కోరిడే రఘునాథ్, కోరిడే గణేష్ లు విప్ లక్ష్మణ్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వేదంపండితులు దిలీప్ శర్మ, చంద్రమౌళి, కాసార్ల వంశీ, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.శ్రీలక్ష్మి నరసింహ ఆలయం చేర్మెన్ జక్కు రవీందర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంగనభట్ల దినేష్,వేముల రాజేష్, సిపతి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు చిపిరిశెట్టి రాజేష్,ఆలయ సూపర్డెంట్ ద్యావల్ల కిరణ్,ఇందారపు రామయ్య, జక్కు దేవేందర్,నందగిరి గిరి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లిపూర్ గ్రామాన్ని మండలంగా చేస్తామని మాట ఇచ్చి మరిచిన అన్ని పార్టీల నాయకులు

**అధికార పార్టీలో ఉన్నా ఇద్దరు పెద్ద నాయకుల స్పందన కరువయిది**

**అల్లిపూర్ గ్రామానికి మండలంకు కావలసిన అన్ని వసతులు, గవర్నమెంట్ ల్యాండ్స్ ఉన్న ముందుకు రాని ప్రభుత్వం**

**చుట్టుపక్కల ఉన్న 10 గ్రామాల తాజా మాజీ సర్పంచులు అల్లిపూర్ గ్రామాన్ని మండలంగా చేయాలని**

**గత ప్రభుత్వానికి ఇప్పటి ప్రభుత్వానికి తీర్మానం**

**రాయికల్ మే 09 (ప్రజా జ్యోతి):**
ఃజగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలం లోని గత ఎన్నికల్లో అల్లిపూర్ మండలం పై అన్ని పార్టీల నాయకులు హామీ ఇచ్చినప్పటికీ నేటికి అమలు అవ్వలేకపోవడం బాధకారం గతంలో బీఆర్ఎస్ పార్టీ రాయికల్ మండలంలో మరొక్క మండలం చేయాలనీ తిన్మారం చేయగా జగిత్యాల లో భారీ బహిరంగ సభ లో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఒడ్డె లింగపూర్ పేరును ప్రతిపాదించారు. కానీ ఆ గ్రామం మౌలికవసతులు లేకపోవడం చుట్టుపక్కల ఉన్న బీసీ నాయకులు అక్కడ మండలం చేయడం ఒప్పుకోకపోవడం,జగిత్యాల జిల్లాకు వడ్డే లింగాపూర్ గ్రామం దూరంగా ఉండడంతో చాలా గ్రామాలు వ్యతిరేకిచ్చాయి. దానికి అనుగుణంగా గత శాసనసభ ఎన్నికల్లో అన్ని పార్టీ నాయకులు అల్లీపూర్ గ్రామాన్ని మండలం చేస్తామని మాట ఇచ్చారు. అల్లీపూర్ రాయికల్ మండలం లో మేజర్ గ్రామంగా ఉన్నది. అల్లీపూర్ మొత్తం వైశాల్యం 2523 హెక్టార్లు ఉన్నది. అల్లీపూర్ లో వ్యవసాయేతర వినియోగంలో ఉన్న భూమి 259 హెక్టార్లు ఉండగా, ఫారెస్ట్ 311 హెక్టార్లు, బంజరు భూమి 260 హెక్టర్లు, గా ఉండి మేజర్ విలేజ్ గా ఉన్నది. చుట్టుపక్కల ఉన్న గ్రామాలన్నీ 10 గ్రామాల తాజా మాజీ సర్పంచులు గత ఎన్నికలకు ముందు గత ప్రభుత్వనికి, ఇప్పటి ప్రభుత్వానికి తీర్మాన కాపీలు ఇచ్చినప్పటికీ ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లు నేటికీ యమునా తీరుగా ఉన్నది. కానీ మా ఎన్నో ఏళ్ల నిరక్షణ మా యొక్క అల్లిపూర్ మండల కల ఎప్పుడు తీరును మా కల ఎప్పుడు నెరవేరును. అని వాపోతున్న అల్లీపూర్ గ్రామస్తులు. అల్లిపూర్ పై ప్రేమ అనురాగాలు వలకబోస్తున్న రాజకీయ నాయకులందరూ కూడా త్వరలోనే మా ఆశలన్నీ ఆవిరి కాకుండా ఉజ్వల భవిష్యత్తుపై ఉదయించే సూర్యుడిలా మండలం ప్రకటిస్తారని ఆశిస్తున్నాం అన్నారు. మండలమైతే ఎందరికో ఉపాధి అవకాశాలతో పాటు మిగతా చుట్టుపక్క గ్రామాలకు కూడా రవాణా సౌకర్యం అందుబాటులో ఉంటుంది. జిల్లాకు దగ్గర ఉన్నదున పరిపాలనపరంగా సౌలభంగా ఉంటుందని దీనిని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం త్వరలోనే అల్లిపూర్ మండలాన్ని ప్రకటిస్తారని ఆశిస్తున్నాం అని అన్నారు.గ్రామాస్థుల మాట అల్లిపూర్ గ్రామం కోసం మేము ఎన్నో ధర్నాలు, రాస్తారోకోలు, చేసాము. అందరి నాయకులు దగ్గరకీ ఎన్నోసార్లు పోయి అల్లీపూర్ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కొరము. అల్లిపూర్ మండలం అయితే చుట్టుపక్కల గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. యువకులకు ఉపాధి దొరుకుతుంది. గ్రామస్తుడు (ఏలుముల భూమయ్య ) అల్లీపూర్ గ్రామస్తుడు అందూర్తి గంగరాజాం మాకు అల్లిపూర్ మండలం కావాలని ఎన్నో రోజుల నుంచి కొట్లాడుతున్నము. మండలం కావడం వలన చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు. పోలీస్ వ్యవస్థ అందుబాటులో ఉంటూ, రెవెన్యూ వ్యవస్థ అందుబాటులో ఉండటం వలన ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటది. గ్రామస్తుల మాట మాకు అల్లిపూర్ గ్రామం మండలమైతే జిల్లా కేంద్రం కు దగ్గరగా ఉంటుంది పరిపాలనపరంగా మండలంలోని అన్ని గ్రామాలకు తరంగా ఉంటుంది. వేల్పుల ప్రవీన్ అల్లిపూర్ గ్రామస్తులు మాట అల్లిపూర్ గ్రామాన్ని నూతన మండలం త్వరగా గా ఏర్పాటు చేయాలి అల్లిపూర్ గ్రామం చుట్టూ ప్రక్కల అనేక గ్రామాలు ఉన్నాయి నిత్య అవసరాల సరుకులతో పాటు ఏ పనికి అయినా సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా ఉంటుంది అన్ని గ్రామాలకు అందుబాటు లోనూ ఉంటుంది ఇక్కడ ప్రభుత్వ భూమి కూడా చాలా ఉంది మండలం అయితే తహసీల్దార్ కార్యాలయం మరియు పోలీసు స్టేషన్ మరియు ఏ ఏ అవసరాలకు సరి పడు విస్తీర్ణంతో కూడా భూమి కలదు ఇప్పటికీ రాయికల్ మండలం లో అత్యధిక జనాభా కలిగిన గ్రామాల్లో మొదటగా ఇటిక్యాల రెండవది అల్లిపూర్ గ్రామం రాయికల్ మండలం ఏర్పాటు కాక ముందు మొదటగా ప్రపోజల్ మండలం కోసం వచ్చిన గ్రామం కూడా అల్లిపూర్ గ్రామం ఏ మండలం అయితే చాలా మందికి ఉపాధి కూడా దొరుకుతుంది అందరికి అందుబాటులో ఉండే మా గ్రామాన్ని త్వరగా మండలం గా ప్రకటించాల్సింది గా కోరుకుంటూ ఎమ్మార్పీఎస్ రాయికల్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్

## సీఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరం

**8లక్షల ఎల్ ఓ సి అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**



**జగిత్యాల రూరల్,మే 09,ప్రజాజ్యోతిః**
జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి గ్రామానికి చెందిన గిద్దె రాజయ్య కూతురు స్వేచ్ఛ వినికిడి సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థికంగా ఇబ్బందిపడుతూ ఉండగా గ్రామ మాజీ సర్పంచ్ చందా రజిత శేఖర్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి స్వేచ్ఛ వినికిడి సమస్యను తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా హైదరాబాద్ కోటి ఈఎన్టీ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిమిత్తం 8 లక్షల రూపాయల ఎల్ ఓ సి నీ స్వేచ్ఛ కుటుంబ సభ్యులకు ఈరోజు జగిత్యాల లో అందజేశారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.వెంటనే స్పందించి 8లక్షల ఎల్ ఓ సి మంజూరు చేసిన ఎమ్మెల్యే కి స్వేచ్ఛ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బోడ్ల జగదీష్,మహేశ్వర్ రావు, ప్రభాత్ సింగ్ ఠాగూర్,ఏనుగుల రాజు,రవి శంకర్,జంగిలి శశి, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతు గా పూజలు

**ధర్మపురి, మే 09 ,ప్రజాజ్యోతిః**
ఆపరేషన్ సింధూర్ లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా శుక్రవారం రోజు న కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల ప్రకారం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అలాగే స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచనల మేరకు జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రం లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో దేవస్థానం అధ్యక్షులు జక్కు రవీందర్,ధర్మకర్తల మండల సభ్యులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్,వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇదే స్ఫూర్తితో మన దేశ సైనికులు ముందడుగు వేసి మనకు విజయాన్ని చేకూర్చాలని స్వామివారిని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ



కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షులు జక్కు రవీందర్,ధర్మకర్తల మండల సభ్యులు దేవస్థానం వేద పండితులు అర్చకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కల్వచర్ల కీర్తి కిరీటం కంబాల మానస

**- వరుసగా మూడుసార్లు గోల్డ్ మెడల్ సాధించిన మానస**

**- సింగరేణి ఉద్యోగమే లక్ష్యంగా ముందుకెళ్తున్న బీటెక్ విద్యార్థిని**

**రామగిరి, మే 09 (ప్రజాజ్యోతి) :** పెద్దపల్లి జిల్లాలోని చిన్న గ్రామమైన కల్వచర్ల ఇప్పుడు ఓ పెద్ద గర్వకారణంగా మారింది. ఆ గౌరవానికి కారణం %-% కంబాల మానస. మంథని జేఎన్టీయూలో మైనింగ్ ఇంజనీరింగ్ చదువుతోన్న ఈ యువతి, వరుసగా మూడేళ్లు గోల్డ్ మెడల్ సాధించి **"మేధోమధానంలో మాణిక్యంలా"** మెరిసింది. నాలుగో ఏడాది ఫలితాలు వచ్చిన తర్వాత మరో గోల్డ్ మెడల్ తన ఖాతాలో చేరుతుందన్న విశ్వాసంతో ముందుకు సాగుతోంది.

**సాధన వెనుక స్థిరమైన సంకల్పం** :2021లో బీటెక్‌లో అడుగుపెట్టిన మానసకు మొదటి సంవత్సరం నుంచే విజయం మీద పట్టు బలంగా ఉన్నది. ప్రతి సంవత్సరం మెరిట్‌లో అగ్రస్థానాన్ని సాధించి కళాశాల గర్వించుకునే విధంగా చేసింది. విద్యార్థిగా కాకుండా, పట్టుదల కలిగిన పోటీదారుగా మానస ఎదుగుతోంది.

**కుటుంబమే ధైర్యం తల్లిదండ్రుల ప్రోత్సాహమే శక్తి** :"నన్ను నమ్మి, ప్రోత్సహించిన తల్లిదండ్రులే నా విజయానికి మూలం," అని చెప్పిన మానస, తన తండ్రి కంబాల రాజయ్య, తల్లి ప్రశాంతి అండ ఎంతో గాఢంగా ఉందని తెలిపింది. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన ఆమె సాధనకు ఇదొక స్ఫూర్తిదాయక ఉదాహరణ.




**సింగరేణి ఉద్యోగమే లక్ష్యం** :సామాన్య కుటుంబంలో జన్మించినా, అసామాన్య లక్ష్యాలు పెట్టుకుని మానస చదువుతో పాటు కెరీర్ గమ్యాన్ని కూడా స్పష్టంగా నిర్దేశించుకుంది. "సింగరేణి సంస్థలో మైనింగ్ ఇంజనీర్‌గా సేవ చేయాలనేదే నా లక్ష్యం" అని ఆత్మవిశ్వాసంతో చెబుతోంది.

# బీసీ మహిళా సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా వనజ

**చొప్పదండి, మే 9 ( ప్రజా జ్యోతి):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు పలు నియామకాలు చేసినట్లు జిల్లా బిసి మహిళ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు గుంటి స్వరూప శ్యామ్ తెలిపారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా టి వనజ, ఉపాధ్యక్షురాలుగా మున్న, కరీంనగర్ నగర శాఖ అధ్యక్షురాలుగా కేపీ నవ్య, ఉపాధ్యక్షురాలుగా తిరుమల దేవి, నగర శాఖ ప్రధాన కార్యదర్శిగా జ్యోతి లను నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షురాలు నియామక పత్రాలను అందజేశారు.



ఈ నియామకాలన్నీ శుక్రవారం నుండి అమలులో ఉంటాయని పేర్కొన్నారు.

# యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా ఏటిసి కేంద్రాల ద్వారా ఆధునిక విద్యా బోధన

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**రామగుండం ఐటీఐ కేంద్రం సందర్శించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -09:** యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా ఏటిసి కేంద్రాల ద్వారా ఆధునిక విద్యా బోధనకు శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రామగుండం ఐటిఐ కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న ఏటీసీ సెంటర్ నీ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన ఐటిఐ కేంద్రాలలో ప్రభుత్వం ఏటీసీ కేంద్రం ఏర్పాటు చేస్తుందని, దీని ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా ఆధునిక విద్యా బోధన చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఏ.టి.సి కేంద్రంలో ఈ యంత్రాల అమరిక పనులను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసి, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అన్నారు. ఐటిఐ లో అందుతున్న విద్యాబోధన వివరాలను కలెక్టర్ విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు. అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సందర్శనలో జిల్లా కలెక్టర్ వెంట ఐటిఐ ప్రిన్సిపాల్ ఈ.సురేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సిబిల్ స్కోర్ నిరుద్యోగుల...పాలిట శాపం

**షరతులు లేకుండా రాజీవ్ యువ వికాసం అమలు చేయాలి.**

**- బీఎస్పీ వీర్నపల్లి మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్**



**వీర్నపల్లి మే 9 (ప్రజా జ్యోతి):** నిరుద్యోగుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం పథకంలో లబ్ధిదారునికి సిబిల్ స్కోర్ తప్పనిసరి చేయడం వల్ల అందని ద్రాక్షగానే మారుతోందని బీఎస్పీ వీర్నపల్లి మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ తెలిపారు. వీర్నపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ పథకం ఆయా సంబంధిత శాఖ ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు సిబిల్ స్కోర్ తప్పనిసరి చేయడం ద్వారా యువత తీవ్రంగా నష్టపోతుందన్నారు. అసలు సిబిల్ స్కోర్ అంటేనే అవగాహన లేని ప్రజానీకానికి ఈ నిబంధన పెట్టడం సరి అయిన పద్ధతి కాదు అని దుయ్యబట్టారు. కరోనా కాలంలో ఆర్థిక వ్యవస్థ తినడం మూలంగా యువత ఆన్లైన్ లోన్ ల వైపు పోవడం మూలంగా క్రెడిట్ హిస్టరీ దెబ్బతిన్నది అని అన్నారు. ఏలాంటి షరతులు లేకుండా రాజీవ్ యువ వికాసం అమలు చేయాలి అని కోరారు. దేశాన్ని దోచుకొని వందల కోట్లు ఎగ్గొట్టే బడా కార్పోరేటర్లు దేశాలు దాటిన లేని కండిషన్లు నిరుద్యోగ యువతకు ఎందుకన్నారు. తక్షణమే సిబిల్ నుండి నిరుపేద యువతకు మినహాయింపు ఇవ్వాలన్నారు. అటు ప్రభుత్వం ఇటు బ్యాంక్ వారు పెద్ద మనసుతో ఆలోచించాలన్నారు. సిబిల్ నిబంధన ఇటు సంక్షేమ పథకాలకు మరియు రైతు పంట రుణాలను కూడా అమలు చేయడం అనేది తెలంగాణ ప్రజానీకాన్ని దగా చేయడమే అని అన్నారు. మినహాయింపు ఇవ్వకుంటే బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని ప్రశాంత్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిబంధనలు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు మాట్లాడాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు గజ్జెల భూమరాజు,తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె విరమణ

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 9:** నాలుగు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని, పెద్దపల్లి రైల్వే స్టేషన్ లో కాంట్రాక్ట్ కార్మికులు గత వారం రోజులుగా చేస్తున్న సమ్మె సిఐటియు నాయకత్వంలో రైల్వే అధికారులతో జరిగిన చర్చలు సఫలం కావడంతో శుక్రవారం సమ్మె విరమించి, కార్మికులు విధుల్లో చేరారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ పెద్దపల్లి రైల్వే స్టేషన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సంబంధిత కాంట్రాక్టర్ గత 4 నెలలు గా వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ బారంగా మారడంతో గత వారం రోజులుగా విధులు బహిష్కరించి, సమ్మెకు దిగారు. ఈరోజు రైల్వే అధికారులు సౌత్ సెంట్రల్ జోనల్ అసిస్టెంట్ కమిషనర్ పాల్వాయి రవీ, కృష్ణమోహన్, రామగుండం కమర్షియల్ ఇన్స్పెక్టర్ కార్తీక్ తదితర అధికారులతో సిఐటియు నాయకత్వం కార్మికుల సమక్షంలో చర్చలు జరిపిందని, దీనితో నేడు రెండు నెలల బకాయి వేతనాలు చెల్లించారని, మిగతా రెండు నెలలది వచ్చే సోమవారం మె 12న చెల్లిస్తామని అధికారులు హామీ ఇచ్చారు, కనీస వేతనం నెలకు 12000 ఇవ్వాల్సి ఉండగా కేవలం 6000 మాత్రమే ఇస్తున్నారని, పిఎఫ్, ఈఎస్ఐ కోత విధిస్తూ ఎక్కడ జమ చేస్తున్నారో కార్మికులకు సమాచారం ఉండటం లేదని, పనిముట్లు, కార్మికుల రక్షణ పరికరాలు ఇవ్వడంలో కాంట్రాక్టర్ తీవ్రమైన నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని, ఈ సమస్యలన్నింటినీ రైల్వే అధికారులు వెంటనే పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయగా అధికారులు సానుకూలంగా స్పందించి, తప్పకుండా ఈ సమస్యలన్నీ పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సమ్మె విరమించి విధులకు హాజరవ్వడం జరిగిందని, ఈ సమస్యలు పరిష్కారంలో మళ్లీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, పోరాటం తప్పదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ లక్ష్మి, రాజలింగం, అమృత, అరుణ, మల్లయ్య, కళావతి తదితరులు పాల్గొన్నారు.



## ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల లో మెడికో హెల్త్ కేర్ క్యాంపస్ ప్లేస్మెంట్స్ కు 9 మంది ఎంపిక

**కరీంనగర్ బ్యూరో, మే 09, (ప్రజాజ్యోతి):**



స్థానిక అల్ఫోర్స్ మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గత నెలలో నిర్వహించిన మెడికో హెల్త్ కేర్ సొల్యూషన్స్ కంపెనీకి 9 మంది విద్యార్థినులు నాగలక్ష్మి, వైశిత, గౌతమి, సాయి కీర్తన ,హరిణి, సింధుజ,శ్రీ లాస్య, అస్రామహవీష్ , షేకి షిరీన్ ఎంపిక అయ్యారని కళాశాల కరస్పాండెంట్ శ్రీ వీ రవీందర్ రెడ్డి గారు తెలిపారు .ఈ సందర్భంగా శ్రీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో నిర్వహించిన వివిధ రకాల నైపుణ్య కార్యక్రమాలను తమ విద్యార్థినులు ట్రైనీ ఇన్ రెవెన్యూ మేనేజ్మెంట్ ప్రాసెస్ అసోసియేట్స్ గా ఎంపిక అవడానికి ఉపయోగపడ్డాయని, హెల్త్ కేర్ సొల్యూషన్స్ లో ఉద్యోగం రావాలంటే కమ్యూనికేషన్స్ స్కిల్స్ మీద పట్టు చాలా అవసరమని, దానితో పాటు గా అకౌంటింగ్ నాలెడ్జ్ కూడా అవసరమని , కళాశాలలో అన్ని రకాల ఉద్యోగాలకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలు ఉద్యోగ సాధన కు తోడ్పడిందని తెలిపారు.ఈ అభినందన కార్యక్రమంలో ఎంపికైన 9 మంది విద్యార్థులతో పాటు వాళ్ళ తల్లిదండ్రులు ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపాల్, టి పి ఓ, అధ్యాపక బృందము హాజరైనారు. వారి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## అంగన్వాడీలలో, ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచాలి

**బడిబాట, అంగన్వాడి బాట నిర్వహించాలి**

**10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, మే 09, (ప్రజాజ్యోతి):**రానున్న విద్యా సంవత్సరంలో అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.అంగన్వాడీల్లో, ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల పెంపు, పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు తదితర అంశాలపై ఐసిడిఎస్, విద్యాశాఖ సమన్వయ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి బాట నిర్వహించి ఆరు సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్వాడీలో చేర్పించాలని ఆదేశించారు. అంగన్వాడి సేవలను, నూతన సిలబస్ ద్వారా ఇస్తున్న ప్రత్యేక బోధనను గురించి తల్లిదండ్రులకు తెలియజేస్తూ నమోదును పెంచాలని అన్నారు. అంగన్వాడీలో ప్రీస్కూల్ పూర్తి చేసిన పిల్లలందరి జాబితా మండల విద్యాధికారులకు సమర్పించాలని సూచించారు. ఈ జాబితాలో ఉన్న పిల్లలందరూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరేలా ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.ప్రైవేటు భవనాల్లోని అంగన్వాడీ కేంద్రాలన్నీ స్థానిక ప్రభుత్వ పాఠశాలలకు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలకు మార్చాలని ఆదేశించారు. ఇప్పటికే మార్చాల్సిన అంగన్వాడి కేంద్రాలను గుర్తించామని, ప్రభుత్వ భవనాల్లో ఈ కేంద్రాలకు కావలసిన వసతులు సమకూరుస్తామని అన్నారు.2015 నుండి 2023 వరకు పదో తరగతి ఫెయిల్ అయి చదువు ఆపేసిన విద్యార్థులందరినీ గుర్తించి వచ్చే సంవత్సరం వారు 10వ తరగతిలో ఉత్తీర్ణులైయ్యేలా అవగాహన కల్పించాలని మండల విద్యాధికాలను కలెక్టర్ ఆదేశించారు. ఈ ఏడాది పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులందరూ వచ్చే జూన్ నెలలో సప్లిమెంటరీ రాసి ఉత్తీర్ణులు అయ్యేలా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ మండల విద్యాధికారులు ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను సందర్శించాలని ఆదేశించారు. అక్కడ మౌలిక వసతుల కల్పనకు గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. సమ్మర్ క్యాంపులను పరిశీలించాలని, బడిబాటపై దృష్టి పెట్టాలని తెలిపారు.ఈ సమావేశంలో డిటిడిఓ పవన్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, సిడిపిఓలు సబితా, శ్రీమతి, నర్సింగారాణి, సుగుణ, మండల విద్యాధికారులు సూపర్వైజర్లు పాల్గొన్నారు.




# సజావుగా జరుగుతున్న ధాన్యం కొనుగోలు

- అదనపు కలెక్టర్ డి.వేణు

-నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు

-కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి

-ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల నుంచి 4 లారీల ధాన్యం తరలింపు

-ఓదెల మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మే - 09:** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ డి.వేణు ఓదెల మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్ఫాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణుఓదెల మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని, ప్రతిరోజు నాలుగు లారీల స్టాక్ మిల్లులకు పంపుతున్నామని, రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర, సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు రైతులకు సకాలంలో జమ అయ్యేలా చూడాలని అన్నారు.ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు అవసరమైన మేర టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మే -09:** నిర్దిష్ట అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. రైల్వే స్టేషన్ ఎదురుగా వీధి వ్యాపారుల కోసం నిర్మిస్తున్న భవనం, పికె రామయ్య కాలనీలోని రోడ్డు నిర్మాణ పనులు, రాజీవ్ రహదారి వద్ద డ్రైనేజీ పనులు, సి.ఎస్.ఆర్ క్లబ్ వద్ద అగ్నివీర్ శిక్షణ కేంద్రం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వీధీ వ్యాపారుల కోసం నూతనంగా రైల్వే స్టేషన్ ఎదురుగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులు కలెక్టర్ పరిశీలించి, స్థానికులకు ఇక్కడ అవకాశం కల్పించాలని, దీనిని పూర్తి చేసేందుకు అవసరమైన మరో 30 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ రెండు నెలల్లో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధుల ద్వారా పి.కే రామయ్య కాలనీలో నిర్మించిన రొడ్డు నిర్మాణ పనులు, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో నిర్మిస్తున్న హెచ్.కే.ఆర్. డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలించి, పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం సి.ఎస్.ఆర్. క్లబ్ జవహర్ నగర్ స్టేడియం పక్కన 126 మంది అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్న శిక్షణ కేంద్రం అగ్ని వీర్ యువ శక్తిని పరిశీలించి అభ్యర్థులకు నాణ్యమైన భోజనం, విద్య, మంచి శిక్షణ అందేలా చూడాలని అన్నారు.రామగుండం పురపాలక కార్యాలయంలో నగర పారిశుధ్యం, అభివృద్ధి, పన్ను వసూలు వంటి పలు అంశాల పై రివ్యూ చేశారు. ఎర్లీ బర్డ్ స్కీం కింద ఆస్తి పన్ను వసూలు రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలిచిన రామగుండం నగరపాలక సంస్థ అధికారులను కలెక్టర్ అభినందించారు.రామగుండం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి నిర్ణీత సమయంలో పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం రామగుండం హెడ్ క్వార్టర్ లోని పెద్ద చెరువు పక్కన ఉన్న 16 ఎకరాల ప్రభుత్వ భూమిని శుభ్రం చేసి మట్టితో నింపాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఇంచార్జి ఆర్.డి.ఓ.సురేష్, ఈ రామన్, తహసిల్దార్ ఈశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వానాకాలం 'సాగు' ఖరారు...

(మొదటిపేజీ తరువాయి)

వానాకాలం సీజన్ ప్రారంభానికి ముందే పంట రుణాల పరిమితి(స్కేల్ ఆఫ్ ఫైనాన్స్) ప్రణాళికను ఖరారు చేశారు. రాష్ట్రస్థాయి సాంకేతిక కమిటీ నిర్ణయం మేరకు 2025-26 వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించిన 122 పంటలకు సంబంధించి రుణ పరిమితిని పెంచారు. గతేడాదితో పోలిస్తే రాజన్న సిరిసిల్ల జిల్లాలో సాగు చేసే ప్రధాన పంటల్లో కొన్ని పంటలకు మాత్రమే స్వల్పంగా పరిమితి పెరిగింది. జిల్లాలో ప్రధానంగా వరి సాగు ఎక్కువగా ఉంటుంది. ఈసారి వరి, కంది, మొక్కజొన్న, మినుములు, పెసర, శెనగ, జొన్న తదితర పంటలకు రుణ పరిమితి పెంచలేదు. పత్తి సాగుకు రూ.2 వేలు మాత్రమే పెంచారు. గతేడాది రూ 46 వేల వరకు ఉండగా ఈసారి రూ 48 వేలకు పెరిగింది. పాడి రైతులకు డెయిరీ పెట్టుకోవడానికి అవుకు, గేదెకు రూ.33 వేల నుంచి రూ.35 వేల వరకు రుణం ఇవ్వాలని సూచించారు. గొర్రెలు, మేకలు కొనుగోలుకు సంబంధించి రూ.29 వేలు, ఒక్కో కోడిపిల్లకు రూ 200 నుంచి రూ 210 చొప్పున, చేపలు ఒక హెక్టార్కు రూ 4 లక్షలు ఇవ్వాలని నిర్ణయించారు.